పరితపించు ?

రామకృష్ణ — గేయాలు



తేది 14—4—79

ధర్మవరం.

సంగీతం - సాహిత్యం

ధర్మవరం - రామకృష్ణ.

హక్కులు రచయితవి

ప్రతులు - 1000

నివాళులు

ఆంధ్ర పాఠక మహాశయులకు. నమస్కారములు

దాదాపు "౫" సంవత్సరముల నుంచి అజ్ఞాతములోయున్న నా ఈ "పరిచయం" గేయాలను. పాఠకలోకానికి అందించుటకు ముందుకువచ్చి, తమ సంపూర్ణ సహకారములను, ఆర్థికవనరులను, అందించి, ఆదరించిన సహృదయ, పాహితీ పోషకులైన పెద్దలు. మిత్రులు, హితులు, శ్రేయోభిలాషులకు, సకాలములో ముద్రించి యిచ్చిన ధర్మవరం సుప్రీం ప్రింటర్స్ యాజమాన్యము వారికి, నా వందనాలు.

ఇట్లు
భవదీయుడు
రా మ కృ ష్ణ

తొలిపలుకులు

1976 సంవత్సరము, ఫిబ్రవరి నెల ఇరువదియెనిమిదవ తేది [28-2-1976] అతి హైందవులకు పరమ పవిత్రమైన, పుణ్యమైన "మహా శివరాత్రి" పర్వదినము. ఆనాడు తమ పాప వంకిలాలను పునీతముచేసుకోవడానికి భక్తకోటి దీప, ధూప, నైవేద్యాల, పసిడి పళ్ళెరములతో, జిలుగు పెలుగు పమిటెలా ధరించిన స్త్రీ మూర్తులు, పట్టుకాషాయ వస్త్రములు ధరించి, చేత గ్రంథములు విడుకొవియున్న పురుష పుంగవులతో, సుగంధ కుసుమ, పరిమళాలతో విరజిమ్ముతు విరాజిల్లుచున్నయది "పరమేశ్వరి" ఆలయం. భక్తకోటితమ్మ మత్వంచెంది భజనగానామృతసారంగ్రోలుతున్నారు అంతట ఆలయము లోన నుండి, అలయాదిపెద్దలు, అర్చకులు, భక్తులలో పేరెన్నికను గన్న కొందరు భక్తశిఖామణులు, ప్రసాదాలను పంచిపెట్టుతున్నారు.

ఖద్దాదకూడాకలేని, నోడలేని తెల సంస్కారము అనుజా లేక చింకిచేతికఱ్ఱ ధరించిన పసిపిల్లలు, దేవుని ప్రసాదాలతోనైన, తమ గొంతుకలు, తడుపుకుంటామన్న ఆశతో అక్కడకువచ్చి గుడిగుమ్మము దాటి లోపలికి వెళ్ళుతున్నారు. పిడుగుపాటుకు మరణించినవారివలె, పైపేర్కొన్న మహానుభావుల, అవసి పిల్లల ప్రవేశముతోనే అనాటి "మహా శివరాత్రి" మైలపడుతుందని తలచి. మాల మాదిగల్లార, దూరంగా పొండి, మీరులోనికి రాకూడదని వీక్షరించుచు అవసిపిల్లలను చేతితో తాకకుండ, కర్రలతో గెంటివేసినారు. ..... ఆకాశానికి, క్రిందపడ్డ పసికూన అంతకుమును పే దివ్యమైతి లర్చించి తెచ్చుకున్న అపరిమితము కవళం నేలపాలైనది. నేలపాలయిన అపరిమితము కవళానికి, ఈక్కులు తన్నుకుంటూ వచ్చాయి, వాటిని యెదురించలేని అవసి

తాన. నిస్సహాయంగ చిక్క మొగముతో. వెక్కి. వెక్కి ఏడుస్తూ యున్నది.

తృటి కాలంతో జరిగిపోయిన దృశ్యాన్ని చూస్తున్నవేళ.

ఎందుకు మమ్ములను సృష్టించావు దేవ ?
ఎందుకింత ఘోరం చేస్తున్నావు ?
ఈ సమాజములో మాకు స్థానములేదా ?
మామూగ ప్రాణులకు విమోచనయేలేదా ?
ఈ దోపిడీ విధానం ఇంకెంతకాలం సాగిస్తావు ?
అసలు "నీవు" అంటూ యుంటే ఈ శాపము
మాకెందు కిచ్చావు ప్రభూ ?

అనినాలో నేను ప్రశ్నించుకుంటూ. నోరులేక. గుడ్లప్పగించిచూస్తు యున్న ఆశిలా ప్రతిమను చూస్తు విఫల మనస్కుడనై వెంటనే ఇటు చేరుకున్నాను. ఆనాటినాకన్నులు నుండి రాలిన అశ్రుధారం ప్రవంచమే ఈనాటి.

"పరిణామం"

కిట్టు
రచయిత

కనుపించుమయా ఓ దేవ

(గేయం-1)

కనుపించుమయా ఓ దేవ
కనులారగ కమనీయా కన॥

కలవని కొందరు కల్లని కొందరు
వాదించిరి యిలవెరిగి వారలై
కలవో లేవో తెలియగలేము
కలతలు మా పిక్కప జూపుమురా కన॥

శరణాగత వని శ్రుతులు తెల్పగ
శరణంటిమిర నీచరణములన
ఈ ఈతి బాధలు ఈదగలేము
ఇహ పరమార్గము చూపుమురా కన॥

కలుషిత మైన ఈ కాయముకై
కర్మలెన్నియో చేసిన వారము
నిత్యా, అనిత్యము, ఈ నర జన్మము
నిను స్తుతియించని, నిష్ఫలమౌర కన॥

జడ మతియైనిను జగతిని కాంచక
మదిలో మెలగితి మోహవశతనై
జగతికి నీవె జీవాధారము
జనన మరణముల జడిపించకురా కన॥

మారదురా ఈ మానవజాతి

(గేయం-2)

మారదురా ఈ మానవజాతి
మారదురా ఈ నరజాతి
మనసులేని మమతలేని
నవనాగరికపు ఈ మానవజాతి
ఈ హైందవజాతి మా॥

గౌతమ బుద్ధుడు గాంధి మహాత్ముడు
వేమనబోలిన విప్లవ యోగులు
జన్మించిన ఈ జన్మభూమిపై
సాటి మానవుని సాదరమున గాంచక
ముట్టరాద నెమడి కట్టుకునే
ఈమానవజాతి ఈ హైందవజాతి మా॥

అన్నతమ్ములు అక్క చెల్లెండ్రనుచు
నిలువు అడ్డము దేవుళ్లకు
మూడుపూటల మ్రొక్కిస్తారు
పేదికలెక్కి వల్లిస్తారు
నిజమనినమ్మి నీడను చేర
వెన్నుపోటు పొడిపిస్తారు మా॥

మూగబోయిన ఆదేవుడునైతం
మార్చలేడు మారాతనుకూడా
మా ఆశలు ఫలియించని రోజు
మారక్తం ప్రవహించిన రోజు
అంటుజాడ్యపు హైందవరక్కసి
విజానిజాలు గ్రహించిన రోజు
మారుతుంది మారాత
మూగబోయిన మా బ్రతుకుబాట॥

ఏది శాంతి ఎక్కడ శాంతి?

(గేయం-3)

ఏది శాంతి ఎక్కడ శాంతి
ఎప్పుడు మాకు శాంతి
కాడి పట్టి దున్నిన
కండలు కరగించిన
కన్నీళ్ళతో పాదాలు కడిగిన
మనసు లేదుర మానవాళికి ఏ॥

మనమందరము మానవులేనని
అందరము హైందవులేనని
మీలో రక్తం మాలో రక్తం
అంటు గింటు ఇకలేవంటు
అంబరమంతటి ఆశలు చూపి
సమత చూపరు స్మశానమందు ఏ॥

రంగులు మార్చిన రాజిల్లమని
మీ కొంగు పట్టుకొని కులికాము
రాతి ప్రతిమలైనిలిచాము
శాప గ్రస్తులుగ జీవిస్తున్నాము
ఎవరిచ్చారీ శాపం ?
మనసులేని ఈ మానవుడా ?
అగుపించని ఆదేవుడా ?
సంకుచితమైన ఈ సమాజమా ?

నిదుర బోకు నిదుర బోకురా ?

(గేయం-4)

నిదుర బోకు నిదుర బోకురా
నిలువనీడ లేని నిర్భాగ్యుడా
అరుంధతిని ఆదపడుచని
వశిష్ఠుడు నీ అల్లుండని
వేదాలే వివరించేనని
పెరైక్కించి నిన్ను వెలివేశారు
ఊరి కావల నిన్ను వుంచేశారు నిదు

వేగు చుక్క-పుట్టింది
వినువీధి తెక్కింది
విశ్వభువనాంతరాళ
వులికి పడి లేచాయి
అంబేదరు పిలాపునకు
హైందవమే హడలింది
కుల తత్వపు అంధులకు
కనువిప్పు చేసింది నిదు

సాగినంత కాలం
పాగించిందీ సంఘం
సంకుచిత మైన శాసనాలు
సహన మింక చూపబోకు
"ప్రతి ఘటించు" ప్రగతి బాటకై
ఆనేతు హిమాచలము నుండి
అందరినీ నడిపించు
నిన్ను నీవు గుర్తించు
నీ వెవరో నిరూపించు ?

ఏమని వ్రాయను ఏమని పాడను

(గేయం-5)

ఏమనివ్రాయను ఏమనిపాడను
కామందులరా బందుల
కర్కశపు చేతుల్లో
కొరివ్వాత్తుల్లా కరిగిన
జీవచ్ఛపు జీవితాల
కరుణామయ కన్నీటి గాథలా ఏమ

ఎవరోవస్తారని ఏదోచేస్తారని
పెరైక్కిన వూహల్లో
మిణుకుడు కాంతినిగాంచి
అల్లంతలో ఆశాకిరణం వుందని
ఎదురుచూసే సాటిమానవుడా
చితికిన మన జీవితాలు
సగం ఇదివరకే చితికాయి
మిగిలిన సగం ఇంకెవరికి
నైవేద్యంగా అర్పిస్తావు

ఏ ఇజం వచ్చినా
ఏ ఇజం పోయినా
నీ ఇజం మారదు
ఈ జులుం ఆగదు

ఎడారిలో ఒయా సీస్సులా
మందు సెందల్లో ఎండ మావులా
బూట కపుమాటలకు భ్రమకు
నవ జీవనము కైనవ ప్రగతికై
నపుంసకపు ఈ బ్రతుకుపీకు
నతుంగట్టు నవనిర్మాతవై

కదలిరండు తరలిరండు?

(గేయం-11)

కదలిరండు తరలిరండు
నిర్భాగ్యపు జీవుల్లారా
కాలానికి ఎదురీది
కుళ్ళిన్నట్టి కులమతాల
సంకుచితపు ఈ సంఘపు
సంకెళ్ళను త్రెంచివేయ కదలిరండు

మాంలు మాదిగలంచు
పంచమ చండాలు రంచు
పడగవిప్పి కాటేసిన
మనుశాస్త్రపు మారణ హోమంలో
మనుజుల గిల మసల లేము
మనుగడ మనకసలు లేదు కదలిరండు

వర్ణాశ్రమ ధర్మాలకు
జాత్యా హంకారాలకు
"రుధిరతర్పణం" గావించు
నవశకమునకై నవయుగమునకై
మిన్ను విరిగి మీదపడ్డ
కానవూపిరి యున్నదాక
విజయ శంఖం పూరించు
విజయ పతాక మెగిరించు
స్వాతంత్ర్యము సాధించు!

కదంత్రొక్కుచు పదం పాడుచు?

(గేయం-12)

కదం త్రొక్కుచు పదం పాడుచు
కదలండి కులనిర్మూలానికి
యుగ యుగాల ఈ శాపాలకు
తిలోదకాలు అర్పిస్తాం కదలండి

మూఢాచారపు మాలిన్యాలతో
మూయ బడిన ఈ మానవత్వము
వెలికి తీసి విశ్వంలో
వెలుగొందగ చేయిస్తాము కదలండి

మనుజుల మాలిన్యాలకు
సంకుచితపు ఈ సంఘములో
కులమతాల తురాయిలు
మలచినట్టి మైలురాళ్ళు
సవర్ణులని - అవర్ణులని
తర తమ భేదాలతో
సమయ జూచు ఈ సమాజపు
కూకటి వ్రేళ్ళను హతం చేయ
"నవ మానవ సమాజం" కావాలి.

కులమెట్టిది మతమెట్టిది?

(గేయం-8)

కులమెట్టిది మతమెట్టిది
కులమతాల రెంటికి రంగెట్టిది కు॥
సృష్టిలోన సకల జనులు
సమమేనన్నిట్లన్నారు
సంఘములో ఈ విలువను
సమయ జూపనెంచారు
అరుంధతిని అలరించిన
వశిష్ఠుని దేకులము ?
జాంబవతిని జితకోరిన
జనార్థనుని దేజాతి ? కు॥
కులము లేక గుణమున్నను
నీచ జాతి అంటారు
గుణము లేక కులమున్నను
ఉచ్చజాతి అంటారు
కులము మతము లన్నింటను
ఒకేరక్తమున్నదని
భాషించును మానవుండు
భావించడు మనసులోన
కుల మతాల కీచులాట
కాటిలోన కాలినాడు
ఈ కుల మెక్కడ ?
ఈ మత మెక్కడ ?
నీ కుల మెక్కడ ?
నీ మత మెక్కడ ?

ఇదెక్కడి న్యాయం ఇదెక్కడి ధర్మం ?

(గేయం-9)

ఇదెక్కడి న్యాయం ఇదెక్కడి ధర్మం
ఏ గడ్డన ఏ ఒడ్డునలేని
కులమతాలు ఈ గడ్డన వెలిశాయ ఇ॥

కుక్కనైన కోతినైన
కొలవుకు రానిస్తారు
పందినైన - సందినైన
ప్రియముగ పూజిస్తారు
సాటి మనిషి సరస చేర
సంకట పడుతుంటారు
ఏ ప్రాణికి లేని శిక్ష
మానవజన్మయించార ఇ॥

నల్లవాని దాస్యానికి
నిరసన చూపిస్తారు
నీగడ్డన నీమధ్యన
సాగుతున్న దాస్యానికి
నిర్దయ చూపిస్తారు ఇ॥
గంగనైన తుంగనైన
తాకకూడ దంటారు
కోవెలైన కోనేరులైన
కాలుమోపనీయరు
పంటచేను పనిపాటల
పాటించరు ఈ ఆంటు ఇ॥

ప్రాజ్ఞులైన పశుల కాపరైన
అంటు ఆయుధమ్మును
ఆంటి పెట్టుకుంటారు
అంటన్నది అసలేమిటి
అంటరాని తనమేమిటి
అంటును అంటుకున్నవాడె
అంటరాని వాడురా !

ఏనాటికి ఇంకేనాటికి?

(గేయం-10)

ఏనాటికి ఇంకేనాటికి
మూగపోయిన
జానివ ప్రతుకుల
గుండెల మంటలా
చల్లబడేదింకే నాటికి
కుల తత్వపుచితి
చల్ల బడేదింకేనాటికి ఏ॥

మహామహులు త్యాగ ధనులు
వెలసినట్టి దేశంలో
ఆదిలోన పాటించని
కుటిలత్వపు కులమతాలు
విజ్ఞానపు రోజుల్లో
విలయ తాండవం చేస్తుంటే
పెదవి, విరచి పలుకలేని
పైశాచిక "ఈ నవసమాజం" ఏ॥
అణువణువును దహియించే
కుల తత్వపు దావాగ్ని
తర తరాల హైందవతకు
అలుముకున్న చాందస్థపు సౌధ్యం
అది భరత జాతి మనుగడకే
భీకరమారణాయుధం
అని తెలుసుకోర భారతీయుడా ॥

జాలిలేని హైందవమా?

(గేయం-11)

జాలిలేని హైందవమా
జపమెందుకు తపమెందుకు
జీవుల ప్రేమించకున్న
సమజీవుల ప్రేమించకున్న
జప తపాల సాధనకు
జీవిత పరమార్థమేమి జా॥

నీకరుపున కన్నావు
నీ వాడిలో పెంచావు
నీ బొట్టె పెట్టావు
నీ జుట్టే వుంచావు
నీవే దిక్కన్న మాకు
వెలి ప్రాతుకు వురివేశావు జా॥
కడలిని మించిన కరుణించు
కట్టు కథలు కల్పించావు
హిమ వన్నగము వంటి మతమని
జగతినాకు సరిరాదని
మేలి ముసుగుతో మురిపించావు
అంటుకుమమ్ము అసూతి చేస్తున్నావు జా॥

మత్తు నిద్దుర పీడి మనవోయి ?

(గేయం-12)

మత్తు నిద్దుర పీడి మనవోయి
గత చరిత వైభవమ్ము గన వోయి
వ్యాసుడెచ్చటపుట్టె వేదమెచ్చటవెలిసె
భరత ఖండమ్ము భువిలోన వెలుగొందమూల కారకులెవరు కనవోయి
జాతికే జనకుడౌ జాంబవంతుడు
కూడ నీవా డోయ్ మ॥

పరమ పావని మాత, పతి వ్రతాతిలకమ్ము
అరుంధతి సాధ్వినీ తోడ బుట్టోయి
పరమేశు మెప్పించి పదిలంబుగా వెలసి
భక్తకోటికి భువి, భూషణమ్మయినట్టి
బాల యోగియు చూడనీవారోయ్ మ॥

ఆచంద్రి తార్కమవనిలోనిలచి
ధ్రువ తారగా వెలు భరత
రాజ్యాంగ నిర్మాణధీరుండు
అంబేద్కరుడుకూడ నీవారోయ్
ధంకా బజాయించి సాహిత్య సమ్రాన
సవ్యసాచివెలిగిన కవి చక్రవర్తి
గుర్రమ్ము జాషువ నీవారోయ్ మ॥

ఇంత చరితకు నీవు ఇలవేల్పువైయున్న
కాళరాత్రులు నిన్ను కబళించివేశాయి
అంటు జాడ్యానికి ఆహుతిని చేశాయి
బలిపశువుగా నిన్ను బలిగొనగ చేశాయి
పరికితనమును పీడి పదవోయి
కుల మతాలకు సమాధి కట్టవోయి ?

విన్నావ భరత మాత వీనులారా ?

(గేయం-13)

విన్నావ భరతమాత "వీనులారా"
కన్నావ "ఈ కడుపుకోత"
అవమానలతో - ఆవేదనలతో
అలమటించు - అభాగ్యుల
కన్నీటి గాథలు - మున్నీటి గాథలు వి॥

ఆనాదిగ హైందవముచె
అణచివేసి వెలివేసిన
"ఆ స్పృ శ్యు ల"
అంధకారగాధలు - మూగవ్రతుకు బాధలు వి॥

హరికి మీరు ప్రియమనుచు
"హరిజనులను" రంగుపూసి
అవసరాలు తీర్చుకునె
అపద్బాలదగా కోరు
హైందవ పెను సర్పపు
"విషజ్వాలపు" మాటలు వి॥

నీ కడుపున పుట్టాము
నీ వొడిలో పెరిగాము
నీ సంతతియైన మమ్ము
తాక కూడ దంటారు
తోడబుట్టినోళ్ళచూడు వి॥

పెట్టి చాకిరీలతోటి
విసుగెత్తి పోయాము
బానిస బ్రతుకులతోటి
బండబారి పోయాము
విముక్తి మాకు యివ్వమని
వినయంగా అడిగితే
మారు మాటలాడకుండ
పక్కలిరగ దంతారు
పాపం అని అంటారు వి॥

పగలనకి రేయనక
పంటచేను పనిపాటలు
పాలేర్లయి చేస్తాము
సంపదలను పెంచుతాము
పని పాటల లేనియంటు
పంచజేరగానె యింట
పాటిస్తువుంటారు వి॥

దైవ దర్శనాలకని
దేవాలయాలుచేర
మారక తోటి "దైవమే"
"దెయ్యంగా" మారునని
దరిదాపుల చేరగానె
ద్వారం మూయిస్తారు వి॥

వినోదాల కోసమని
విరోధం కోసమని
మా మగువల మానాలను
మంట కలిపి వేస్తారు
అక్రమాల కధర్మాల
కాహాతైన వాళ్ళు
"ప్ర తి ఘ టిం చి తే" వారిని
తగులబెట్టి చూస్తారు
తలలను తీయిస్తారు వి॥

అందరాల పండెములో
అమ్మ జూపుతారు మమ్ము
పదవీ వ్యామోహాలకు
పాచికలుగ వాడుతారు
అవసరాలు తీరగానె
అధోగతికి తోస్తారు వి॥

విద్య నెపంపు అజ్ఞానం
ప్రేరేపిత్తి చూపుతారు
గంగనై చేతితో
తాగ కూడ దంటారు
స్మశానాల వాటికల
సమత చూప నోపరు
సృష్టిలోన సమమేనని
"శ్రీరంగపు నీతులెన్నో"
ఉపన్యాస వేదికల
వల్లిస్తు వుంటారు వి॥

అశించిన రోజుల్లకై
అలమటించి పోయాము
నిరాశా - నిస్పృహలె
నిరతము - ఎదురైనాయి
రక్తపాత మేలనమ్మ
రాద్ధాంతము ఏలనమ్మ
సమము పాలు ఇవ్వమని
సోదరులకు తెల్పవమ్మ వి॥

అలుముకున్న చీకట్లు
అంతరించి పోవాలి
అంధకార రాత్రిలు
అంతమై పోవాలి
అరుణో దయ కాంతులు
అందరికి రావాలి
అలస్యము చేయకమ్మ
అన్యాయము చేయకమ్మ

[సమాప్తం]

తదుపరి నా సృష్టి

రుధిరతర్పణం

(నవల)